## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై 2వ రోజు కొనసాగిన శిక్షణ

**-వివిధ అంశాలను వివరించిన ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త


రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాయలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులు, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఆర్‌జీఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక-2024-25పై రెండు రోజులు కొనసాగిన శిక్షణా కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.వి.ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని నిర్ణయించాయన్నారు. శిక్షణలో తెలుసుకున్న విషయాలతో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధికి కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లైన్‌మెన్లు, వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం ఈనెల 16, 17 తేదీల్లో జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రబియా, మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ ఈఓఆర్‌డీగా బాధ్యతలు చేపట్టిన ఎం.సతీష్‌కుమార్

ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త


బాధ్యతలు చేపట్టిన ఈఓ (పీఆర్‌అండ్‌ఆర్‌డీ) ఎం.సతీష్‌కుమార్

ఉరవకొండ మండల ఈఓ (పీఆర్‌అండ్‌ఆర్‌డీ)గా ఎం.సతీష్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా నందలూరు ఈఓఆర్‌డీగా ఉన్న ఆయన్ను సాధారణ బదిలీల్లో భాగంగా ఉరవకొండకు బదిలీ చేశారు. ఈక్రమంలోనే ఉదయం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయం చేరుకొని ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని విధుల్లో చేరారు. ఇదివరకు ఇక్కడ ఈఓఆర్‌డీగా బాధ్యతలు నిర్వహించిన పి.చంద్రమౌళిను కణేకల్లుకు బదిలీ చేయగా చాలా కాలంగా రెగ్యూలర్ ఈఓఆర్‌డీ నియామకం జరుగలేదు. ఇటీవల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఈఓఆర్‌డీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్న విషయం తెలిసిందే.

## సమస్యల పరిష్కారానికే ఈ సదస్సులు

**– జడ్పిటిసి ఉమేష్**

అగళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి ఉమేష్ అన్నారు. పి.బ్యాడిగెర గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వన్‌బి, అడంగల్, మ్యూటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలు, విస్తీర్ణంలోతేడా, పాస్‌పుస్తకాల్లో రైతుల పేర్లు తప్పుగా ఉండటం, ఒకరి భూమిని మరో రైతు అనుభవిస్తుండటం వంటి సమస్యలను సైతం పరిష్కరించుకోవడం, ఇటువంటి సమస్యలను రెవెన్యూ సదస్సులో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్పంచు, విఆర్ఓ రాజ్‌కుమారి, ఎంపిటిసి సభ్యులు సురేష్, కృష్ణరెడ్డి, రాజు, చౌడప్ప తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి ..!- డీఎస్పీ

మడకశిర టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త,


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి వెంకటేశ్వర్లు

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కష్టపడి చదివి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి, సుజాత ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు, ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడారు:విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ర్యాగింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు, ముఖ్యంగా బాలికలకు ఏమైనా కష్టం వస్తే 100 కు డయల్ చేయాలని ఆయన తెలిపారు, కొన్ని చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు,ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## రెవిన్యూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

అమరాపురం డిసెంబర్ 12ప్రభాతవార్త

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామ సచివాలయ ఆవరణము నందు గురువారం తహసిల్దార్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నందు రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ చంద్రప్ప ,టిడిపి బీసీ సెల్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రెవిన్యూ పరమైన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించి రెవిన్యూ పరమైన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతుల తమ భూములకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు రోడ్ల సమస్యలతో పాటు మోటేషన్ సెటిల్ కాని భూములు తదితర రెవెన్యూ సమస్యలపై ప్రజలు వినతుల సమర్పించారు.ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాలని నాయకులు అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వీటిని పరిష్కారానికి చొరగా తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం నందు టిడిపి నాయకులు తమ్మడేపల్లి శివలింగప్ప, డీలర్లు స్టూడియో హనుమంతు, గౌడనుకుంట నాగరాజు, గ్రామ రెవెన్యూ అధికారి మహేంద్ర మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు హనుమజ్జయంతి ఉత్సవాలు

అమరాపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోహనుమజ్జయంతి ఉత్సవాలను శుక్రవారం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తమ్మడేపల్లి, అమరాపురం చెరువు ఆంజనేయస్వామి దేవాలయం,పుల్లికుంట,హాలుకూరు,ఉదుగూరు తదితర గ్రామాల్లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి ఉత్సవాలను శుక్రవారం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయా గ్రామాల దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం తహసిల్దార్ శ్రీధర్

పెనుకొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త


రెవిన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీధర్

రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దార్ శ్రీధర్ తెలిపారు. గురువారం మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో మాట్లాడారు, రైతులకు అవసరమైనటువంటి 1బి, అడంగల్, పొలాలు సబ్‌డివిజన్, పెన్షన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్ వంటి అన్ని విషయాలను సదస్సులో చర్చించారు సదస్సులో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సిద్దయ్య, గోపాల్ నాయక్, షేక్షావలి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ, బూత్ కన్వీనర్ నాగేంద్ర, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రోని పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కానింగ్ పరీక్షలు

చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 12 ప్రభాతవార్త


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఎర్రోనిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్. బి. కె. ఎస్ ప్రోగ్రాములో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు, బుధవారం, డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో, వైద్య సిబ్బంది, విద్యార్థులకు 4 రకాల వ్యాధులకు సంభందించి స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా, డాక్టర్ మాట్లాడుతూ, పాఠశాల నందు పిల్లలందరికి అంగవ్యకల్యం రాకుండా, పిల్లలు పెరుగుదలకు అలాగే,పిల్లలకు సంభందించిన్న మానసిక సమస్యలు ఉన్న పిల్లలు కు, జిల్లా,హాస్పిటల్స్ కు సిపారస్ చేయడం జరుతుందన్నారు, పిల్లలు ఆడుకొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, అలాగే కంటి సమస్యలు వస్తే దగ్గర లోని గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి డాక్టర్ తో చూపించుకో వాలి, అంతే గాని నాటు వైద్యం చేయకూదని ఆలా చేస్తే కంటికి ప్రమాదం అని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులతో పాటు శ్రీనివాసులు, వెంకటేష్., విష్ణు హెచ్ ఏ. లు . సౌందర్య, ఐశ్వర్య, మోనిక., రాధా,వసుధ, వనజ. సి. హెచ్. ఓ లు, సునీత,గౌసియా బేగం, సుశీల, కృష్ణమ్మా, సుజాత, రమాదేవి, ప్రమీల . ఏ. ఎన్. ఎమ్, లు ఆశలు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి...

ధర్మవరం రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగవేణి 46 అనే మహిళ తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కర్ణాటక ర్నాష్ట్ర దొడ్డబల్లాపూర్ పట్టణానికి చెందిన నాగమణి తన భర్త సోమశేఖర్ తో కలిసి ద్విచక్ర వాహనంలో ఓ శుభకార్యానికి వెళుతున్న క్రమంలో ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ కూడలిలో వెనుక భాగం నుంచి వచ్చిన ఓ లారీ డికొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ఒకటవ పట్టణ పోలీసులు తెలిపారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 13న హనుమత్ జయంతి

అగళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది శుక్రవారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సీతారామ శాస్త్రి తెలిపారు. రామాపురం ఆంజినేయస్వామి దేవాలయంలో అగళి చెరువు కట్ట వద్ద ఉన్న ఆంజినేయస్వామి దేవాలయం, మారుతినగర్‌లోని ఆంజినేయస్వామి దేవాలయం, ఇరిగేపల్లి ఆంజినేయస్వామి దేవాలయం, బొమ్మానసపల్లి ఆంజినేయస్వామి దేవాలయం, రావుడి ఆంజినేయస్వామి దేవాలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

## పురుగుల మందుతాగి యువకుడు మృతి

కొత్తచెరువు డిసెంబర్ 12 ప్రభాతవార్త


మృతుడు యశ్వంత్ ఫైల్ ఫోటో

కొత్తచెరువు గ్రామానికి చెందిన ముసలమ్మ గారి ప్రసాద్ కుమారుడు యశ్వంత్ (18) పురుగుల మందు తాగి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు స్థానికులు బంధువులు తెలిపిన వివరాల మేరకు కొత్తచెరువు గ్రామానికి చెందిన ముసలమ్మ గారి ప్రసాద్ కుమారుడు యశ్వంత్ తన తండ్రి ప్రసాద్ రెండు సంవత్సరాలు క్రితం మరణించడంతో అప్పట్నుంచి మానసికంగా మతిస్థితం కోల్పోయారు శనివారం తీర్వ మనస్తాపం చెంది తన స్వగృహం లోనే ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించారు వెంటనే స్థానికులు తన కుటుంబ సభ్యులు హుటాహుటి న అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించారు అక్కడ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరు లో ఓ హాస్పిటల్ కు తరలించారు అతని పరిస్థితి అప్పటికే విషమించడంతో తిరిగి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా తుది శ్వాస విడిచారు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతదేహాన్ని పంచనామాకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## 14న జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ జట్లు ఎంపిక

గుంతకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈ నెల 14న ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక పట్టణంలోని రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రావులపాలెంలో ఈ నెల 22 నుండి 25 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 9441053041, 9966224669కు సంప్రదించాలని ఆయన కోరారు.

# మతసామరస్యానికి ప్రతీక శ్రీ బాబా ఫక్రుద్దీన్ దర్గా..

**- నేడే 752 వ గంధం పూజ - భారీగా తరలివచ్చిన భక్తాదులు - భారీ పోలీస్ బందోబస్తు**




దర్గా పీఠాధిపతి తాజ్ బాబా , దర్గా ముఖద్వారం , బాబా ఫక్రుద్దీన్ సమాధి

పెనుకొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త

చారిత్రాత్మకమైన పెనుకొండ పట్టణంలో 752 సంవత్సరాల క్రితం వెలసిన బాబయ్య స్వామి దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. శ్రీ బాబయ్య స్వామి 752 వ గంధం ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా పీఠాధి పతి తాజ్ బాబా ఆధ్వర్యంలో గంధం పూజ నిర్వహించబడుతుంది. దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన బాబయ్య స్వామి ఉరుసుఉత్సవాలకు దాదాపు లక్ష మందికి పైగా భక్తులు విచ్చేయుచున్నట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. బాబయ్య స్వామిని హిందువులు బాబయ్య స్వామిగా, ముస్లింలుబాబా ఫక్రుద్దీన్‌గా అనాదిగా పిలుస్తు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. స్థల పురాణం శ్రీబాబా ఫక్రోద్దీన్ ఇరాన్ దేశంలోని సిస్తాన్ పట్టణంలో జన్మించారు. దైవంశ సంభూతుడుగా జన్మించిన ఈయన ఇరాన్ పట్టణంలో ఉంటూ తదనంతరం దైవ జ్ఞానం వల్ల మత ప్రచారం కోసమై భారతదేశానికి వచ్చారు. పలు రాష్ట్రాల్లో సంచరిస్తూ తమిళనాడులోనితిరుచినాహళ్లి గ్రామానికి చేరాడు. అక్కడ హజరత్ సత్తేహార్ తబ్రేజ్ ఆలంబాబాదగ్గర శిష్యరికం పొందాడు. ఆయనతో జ్ఞానము పొందిన బాబా ఫక్రుద్దీన్ కొంతకాలం తర్వాత గురు అజ్ఞానుసారం మత ప్రచారం కోసం బయలుదేరుతూ చివరి కాలంలో తన స్థిర స్థలం ఎక్కడ అని గురువును ప్రశ్నించగా ఆయన ఒక వేప పుల్లను ఇచ్చి ప్రతిరోజు రాత్రి పడుకునే సమయంలో భూమిలో నాటి పడుకోవాలని ఉదయం వేప పుల్ల ఎక్కడ మొలిచి ఉంటే అదే నీ స్థిర స్థలమని చెప్పి పంపారు. అలా దేశాటన చేస్తూభారతదేశం వచ్చారు. దేశాటనలో భాగంగానే బాబయ్య స్వామి పట్టణానికి విచ్చేసి పట్టణ శివారులోని ఓ మండపంలో ఉంటూ ప్రజలకు ప్రేమ శాంతిభక్తి మతసామరస్యం సోదర భావాల గురించి వివరించేవారు. ఒకరోజు వేప పుల్ల చిగురించడంతో ఇదే తన స్థిర నివాసమని భావించిన స్వామి ఇక్కడే ఉంటూ ప్రజలకు ఎన్నో మహిమలు చూపేవారు. దీంతో హిందూ ముస్లింలందరూ బాబయ్య స్వామి సేవలు తరించేవారు. క్రీస్తు శకం 694లో బాబాయ్య స్వామి పరమపదించగా ఇక్కడే సమాధి చేశారు. అనంతరం స్వామికి ప్రతి ఏటా ఉరుసు నిర్వహించడం ఆచారంగా మారింది. స్వామి వంశీయుల ఆధ్వర్యంలో బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నేడే గంధం 752వ బాబయ్య స్వామి గంధం వేడుకలను శుక్రవారం నిర్వహిస్తారు. 13న సర్వమత సమ్మేళనం,14 న దీపారాధన, 15 న నౌజీలు వంటి పూజలు నిర్వహిస్తారు. పది రోజులుగా ఉరుసు అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకుంటూ వెళ్తుంటారు. బాబయ్య ఉరుసు సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రాఘవన్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ జీ.వి. ప్రసాద్

కనగానపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసిల్దార్ జీ.వి. ప్రసాద్

మండల కేంద్రం లోని ఓబులేసు దేవాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జి. వి .ప్రసాద్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని భూ సమస్య ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజలు రైతుల నుండి అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సరళ, సీనియర్ అసిస్టెంట్ దేవపుత్ర, వీఆర్వో మారుతి ప్రసాద్, ఫారెస్ట్ బీట్ అధికారి గౌతమి, అధికారులు, ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

## దాత నాగభూషణంకు సన్మానం

కనగానపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త


దాతను సన్మానిస్తున్న గ్రంథాలయ అధికారి గోవిందు

గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయమునకు చంద్రశేఖర్ ఆజాద్ , భగత్ సింగ్ చిత్రపటాలను మండల కేంద్రానికి చెందిన పూజారినాగభూషణం గ్రంథాలయాధికారి గోవిందుకు వారు అందజేశారు. గ్రంథాలయాధికారి గోవిందు మాట్లాడుతూ గ్రంథాలయఅభివృద్ధికి దాతలు చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాత అయిన పూజారి నాగభూషణం ను జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున గ్రంథాలయాధికారి గోవిందు వారిని శాలువాతోసత్కరించారు .ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సిబ్బంది మరియుపాటకులుపాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య


కొత్తచెరువు,డిసెంబర్ 12, ప్రభాతవార్త


సంఘటనా స్థలంలో రాజశేఖర్ మృతదేహం

మండల పరిధిలోని మైలేపల్లి చెరువు సమీపంలో మాజీ మేయర్ విజయ్‌కుమార్ పొలం నందు ఉన్న నల్లమాడ మండలం, బొగ్గులపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తిని దారుణ హత్య చేశారు. కొత్తచెరువు సిఐ ఇందిర అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికుల సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున సిఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు నల్లమాడ మండలం బొగ్గులపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్‌గా గుర్తించారు. ఇతరు ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌నందు కాంట్రాక్ట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మైలేపల్లి వద్ద నివాసమున్నట్లు తెలియజేశారు. మృతుడి శరీరంపై రక్త గాయాలు ఉన్నాయని అన్నారు. భార్య స్వర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఇతని హత్య వెనక వివాహేతర సంబంధమే కారణమని, వారే హత్య చేయించినట్లు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్

గుడిబండ డిసెంబర్ 12 ప్రభాతవార్త:


రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న సర్పంచ్

మండల పరిధిలోని ఫళారం గ్రామం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోకుండా గుంతలమయమైన రోడ్డును స్థానిక సర్పంచ్ సతీష్ రోడ్డుపై మట్టినివేసి మరమ్మత్తులుచేపట్టారు.ఈసందర్భంగా ప్రయాణికులు, వాహనదారులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి రోడ్డుకు మరమ్మత్తులు చేయడం పట్ల స్థానిక ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గుంతకల్లు, డిసెంబర్ 12 పభాతవార్త


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగావర్కర్స్ యూనియన్ నాయకులు జగదీష్, రంగనాయకులు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్మికులకు సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెగ్యులర్ కార్మికులకు బకాయి వున్న సరెండర్ లీవులు అమలు చేసి జిపిఎస్ అకౌంట్‌ను ప్రారంభించాలని కోరారు. అలాగే ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి చూపించి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, వీరగంగాధర్, లింగమూర్తి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

విడపనకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

డ్రైనేజి సమస్య పరిష్కరించాలని మండల కేంద్రంలోని అంబేద్కర్‌కాలనీ వాసులు గురువారం తహశీల్దార్ సునీతబాయికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా డ్రైనేజి సమస్య ఎదుర్కొంటున్నామని పూర్వం నుండి వర్షం నీరు వెళ్లే దారిలో ఇటీవల డ్రైనేజిని మళ్లించడం వల్ల డ్రైనేజి నీరు ఎస్‌సి కాలనీలో నిలుస్తోందన్నారు. రోడ్డు వెంట డ్రైనేజిని తీసుకెళ్లి కలపాల్సి వుండగా కావాలనే తమ కాలనీవైపు మళ్లించారని ఆరోపించారు. దీంతో దోమలు వ్యాప్తిచెంది వ్యాధులు వ్యాపించే ప్రమాదం వుందన్నారు. వర్షం నీటికి ప్రత్యేక మార్గాలు వుండడంతో సహజంగా వర్షం ఆగిన వెంటనే నీరు వెళ్లిపోయేది అయితే ఇప్పుడు డ్రైనేజి కాలువలను వర్షం నీటి మార్గాలకు అనుసంధానం చేయడంతో భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన చెందారు. ఈ సమస్యపై తహశీల్దార్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, వన్నూరుస్వామి, యువరాజు, రమేష్, అశోక్, ఎర్రిస్వామి, నాగరాజు, బలరాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త


పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో కొనసాగుతున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం అనంతపురం మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణచౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాముల్లో వుంచిన పత్తి నాణ్యతను పరిశీలించారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డుకార్యదర్శి బాలాజీరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి

గుడిబండ డిసెంబర్ 12 ప్రభాతవార్త:


రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మోరుబాగలు గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని పత్రాలను జతచేసి అర్జీ రూపంలో రెవెన్యూ సదస్సులో అధికారులకు అందిస్తే త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహ్మద్ బిలాల్, విఆర్ఓ త్యాగరాజుస్వామి,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 12-12-2024 PM 10:46 Page 1



## కన్నుల పండువగా ఈశ్వరమ్మ అమ్మవారి గ్రామోత్సవం

### - ముత్యాల పల్లకీలో అమ్మవారి ఉత్సవమూర్తిను కొలువుదీర్చి ఊరేగింపు

**ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



గ్రామోత్సవంలో హారతులతో ముందు నడుస్తున్న మహిళలు

ఈశ్వరమ్మ అమ్మవారి గ్రామోత్సవం ఉరవకొండ పట్టణంలో రాత్రి వైభవంగా జరిగింది. స్థానిక ఈశ్వరమ్మ ఆలయంవద్ద నుండి ప్రత్యేకంగా ముస్తాబుచేసిన ట్రాక్టర్‌లో ఏర్పాటు చేసిన ముత్యాల పల్లకీలో అమ్మవారి ఈశ్వరమ్మ అమ్మవారి ఉత్సవమూర్తితోపాటు చిట్వేలు రంగయ్యస్వామి విగ్రహాన్ని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు, యువతులు హారతి పల్లెలతో ముందు నడుస్తుండగా మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి మాలదారులు దారి పొడవునా అమ్మవారిని కీర్తిస్తూ భజనలు చేస్తూ, నృత్యాలు చేశారు. గ్రామోత్సవంలో అమ్మవారి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా ఉదయం ఈశ్వరమ్మ, రంగయ్యస్వామి ఆలయాల్లో విశేష అభిషేకాలు, పూజలు కొనసాగగా భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## అల్పపీడన ప్రభావంతో కమ్ముకున్న ముసురు..!

### - గణనీయంగా తగ్గిన పగటి ఉష్ణోగ్రత్తలు, పెరిగిన చలి తీవ్రత

**ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



తెల్లవారుజామున క్లాక్‌టవర్ ప్రధాన కూడలిలో పొగమంచు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మురుసు కమ్ముకుంది. గత రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోగా ఎండ జాడే లేకుండా పోయింది. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా చలితీవ్రత గణనీయంగా పెరిగింది. పొగ మంచు కమ్ముకొంటుండటంతో ముఖ్యంగా తెల్లవారుజాము, సాయంత్రం సమయాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చలి తీవ్రత పెరుగుతుండటంతో టీ స్టాళ్లు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నాయి. ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్ షాపులు కస్టమర్లు రాక ఉసూరు మంటున్నాయి. రోడ్లపైన తోపుడు బండ్ల మీద వ్యాపారాలు చేసుకునే వారు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### -దాదాపు 1,000 మంది రోగులకు పరీక్షలు
### -ఉచితంగా వేల రూపాయలు విలువచేసే పరీక్షలు

**ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

చేనేత రాష్ట్ర నాయకులు దివంగత తన తండ్రి కొత్త శ్రీనివాసులు ప్రథమ వర్ధంతిను పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం తనయుడు, ఉరగాద్రి చౌడేశ్వరిదేవి ఆలయ ఛైర్మెన్ కొత్త శరత్ పట్టణంలోని సమైరా పాలి క్లీనిక్‌లో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. అనంతపురానికి చెందిన భార్గవి అర్జున్ ప్లాస్టిక్ సర్జరీ, ఇ.ఎన్.టీ, కిమ్స్ హాస్పిటల్స్ సహకారంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో కిమ్స్ సవేరా కార్డియాలజిస్టు వైద్యులు డాక్టర్ రామ్‌మోహన్, ఆప్తాలమిక్ వైద్యులు డాక్టర్ లహరి, యూరాలజీ వైద్యులు డాక్టర్ రంగస్వామి, ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ అర్జున్, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ సాక్షి వారి సిబ్బందితో కలిసి గుండెనొప్పి/ఛాతి నొప్పి, గుండెదడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేని కూర్చోవడం, కాళ్ళు వాపురావడం, చమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న దాదాపు 1,000 మందికి కార్డియాలజీ, కంటి, ఇ.ఎన్.టీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జీ.ఆర్.బీ.ఎస్, బీపీ, ఇ.సీ.జీ, 2డీ ఎకో పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. ఆపరేషన్లు అవసరమని పలువురిని ఎంపిక చేశారు. మెగా వైద్య శిబిరం సందర్బంగా శిబిరానికి వచ్చిన రోగులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వాహకులైన దివంగత కొత్త శ్రీనివాసులు సతీమణి కొత్త లక్ష్మిదేవి, కుమార్తె, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మాధవి, కుటుంబ సభ్యులు యశోధ, శివశంకర్, కొత్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత పార్టీని బలోపేతం చేయండి

### - నాయకులకు, కార్యకర్తలకు భాజాపా నాయకులు సూచన

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్



కార్యక్రమానికి హాజరైన బిజెపి నేతలు

సంస్థాగతంగా బలంగా తయారు అయితేనే పార్టీ బలోపేతం అవుతంది అని బిజెపి జిల్లా అధ్య క్షులు జి.యం. శేఖర్, మంత్రి కార్యాలయ ఇన్ చార్జ్ హరీష్‌బాబు అన్నారు. గురు వారం బిజెపి కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సత్యకుమార్ నియోజకవర్గం అయిన ధర్మవరం అసెంబ్లీలోని పోలింగ్ బూత్‌లలో పోలింగ్ బూత్ క మిటీలను ఏర్పాటు చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ బూత్ స్థాయిలో నుంచి పార్టీ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. కమిటీ లో అన్ని వర్గాల ప్రజలకు మహిళలకు స్థానం కల్పించానలి తెలియజేశారు. పోలింగ్ బూత్‌లు పూర్తి అయిన వెంటనే మండల కమిటీలు, మండల కమిటీలు పూర్తి అయిన వెంటనే జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, సాకే ఓబులేసు, చంద్రడోలా రాజారెడ్డి, గుండా పుల్లయ్య, కొత్తకోట రవీంద్రరెడ్డి, శ్యాంరావు, మండల అధ్యక్షులు భక్తవస్తలం, పోతులయ్య, వీరనారప్ప, ప్రకాష్, నాయకులు నారాయణస్వామి, శివ శంకర్, నాగభూషణ, మల్లికార్జున, పల్లా, నవీన్, చంద్రమహేష్, మహేష్, ప్రజాపతి, నబిరసూల్, క్రిష్ణయ్య, మహాలక్ష్మి, శారదమ్మ, మంజుల అన్ని మండలాల నాయకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత అవార్డుకు ఎంపికైన ధర్మవరం వాసులు

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



జాతీయ సమైక్యత అవార్డుకు ఎంపికైన ధర్మవరం వాసులు

జాతీయ సమైక్యత అవార్డుకు ధర్మవరం పట్టణానికి చెందిన జయసింహా, పోలా ప్రభాకర్, నరేందర్‌రెడ్డిలు ఎంపిక కావడం జరిగిందని సౌత్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కార్యకర్త, డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ముగ్గురితో పాటు హిందూపురంకు చెందిన ఉమర్, సోమలరాజు, కదిరి పట్టణానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ ఎంపిక కావడం పట్ల ఫౌండేషన్ అధినేత శివరాజు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా రచయితల సంఘం ద్వారా స్వచ్ఛంద సంస్థ సాహిత్య రంగంలో సేవా రంగంలో చేసిన సేవలు మరుపురానివని ఆతెలిపారు. వారిని కూడా ఎంపిక చేయడం ఆనందదాయకమని తెలిపారు. ఎంపికైన వీరికి ఈనెల పెనుకొండ దర్గా కమిటీ వారు శుక్రవారం పెనుకొండ దర్గాలో అవార్డులు అందజేయనున్నారు.

## కనుమరుగవుతున్న గ్రీటింగ్ కార్డులు..!!

### - శుభాకాంక్షలు చెప్పుకోవడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం
### - ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్, టెలీగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లపైనే ఆసక్తి
### - గ్రీటింగ్ కార్డులు తయారీయేకాదు..అమ్మకాలు గణనీయంగా తగ్గిన వైనం

**ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**




ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ యాప్‌ల లోగోల దృశ్యాలు



దుకాణంలో అమ్మకాని ఉంచిన గ్రీటింగ్‌కార్డుల (ఫైల్‌ఫోటో)

ఒకప్పుడు ఏ పండుగొచ్చినా, ఎవరికైనా పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర శుభాకాంక్షలు చెప్పాలన్నా చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు గ్రీటింగ్ కార్డులనే వినియోగించే పరిస్థితులు వుండగా నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో గ్రీటింగ్ కార్డులు దాదాపు కనుమరుగయ్యాయి. ప్రధానంగా క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు వచ్చాయంటే చాలు ఏ స్టేషనరీ, గిఫ్ట్ దుకాణాల్లో చూసిన వేలకొద్ది రకరకాల గ్రీటింగ్ కార్డులను వ్యాపారులు ప్రజలకు అందుబాటులో పెట్టి లక్షలాది రూపాయల వ్యాపారం చేసేవారు. ప్రతిఒక్కరూ అందమైన, మంచి సందేశంతో కూడిన గ్రీటింగ్ కార్డులు కొనగోలుచేసి క్లాస్‌మేట్లు, బంధువులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు, కొరియర్ల ద్వారా పంపడం జరిగేది. అయితే నేటి ఆధునిక యుగంలో శుభాకాంక్షలు చెప్పుకొంటూ సందేశాలను పంపడానికి నూటికి 99 మంది మొబైల్ ఫోన్లనే వినియోగిస్తుండటంతో గ్రీటింగ్‌కార్డుల తయారీలు గణనీయంగా తగ్గిపోయి విక్రయించేవారు కూడా లేకుండా పోతున్నారు. వివరాల్లోకి వెళితే...

గత 10 సంవత్సరాల కాలంలో వచ్చిన పెను మార్పులతో గ్రీటింగ్ కార్డుల వినియోగం తగ్గిపోతూ వస్తోంది. నేటి పరిస్థితులను బట్టిచూస్తే గతంలో గ్రీటింగ్ కార్డులు ఉండేవట అని భవిశత్తు తరాలు చెప్పుకునే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. ఆన్‌డ్రాయిడ్ మొబైల్ ఫోన్ల వినియోగం గణనీయంగా పెరిగిపోయిన ఈ సమయంలో వివిధ మొబైల్ కంపెనీలు హై స్పీడ్ 4జీ, మహా నగరాల్లో అయితే అక్కడక్కడా 5జీ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తీసుకురావడంతో వినియోగదారులు వివిధ వెబ్‌సైట్ల నుండి మంచి మంచి గ్రీటింగ్ కార్డులను, సందేశాలను డౌన్‌లోడ్ చేసుకొని వాటిని ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ యాప్‌ల ద్వారా తమ వారికి శుభాకాంక్షలు చెప్పుకొంటున్నారు. తయారీ తగ్గిన క్రమంలో అక్కడక్కడ లభించే గ్రీటింగ్ కార్డుల ధరలు కూడా బాగా పెరిగిపోయాయని తెలుస్తుండగా గ్రీటింగ్ కార్డు కొనే ఖర్చుతో మొబైల్ ఫోన్‌ల రీచార్జ్ చేసుకుంటే ఒకేసారి పదులు, వందలాది మంది మిత్రులు, శ్రేయోభిలాషులకు ఏకకాలంలో శుభాకాంక్షలు చెప్పుకోవడానికి వీలుంటోందని పలువురు మొబైల్ వినియోగదారులు చెబుతున్నారు. గ్రీటింగ్ కార్డు కొనడం ఒక ఎత్తైతే వాటిని పోస్ట్ చేయడమో లేక కొరియర్ చేయడమో..అది తమ వారికి చేరిందో లేదోనని సందేహపడే పరిస్థితులు ఇప్పుడు లేవని పలువురు అంటున్నారు. పట్టణానికి చెందిన గ్రీటింగ్ కార్డులను విక్రయించే ఒకరిద్దరు వ్యాపారులను 'ప్రభాతవార్త' పలుకరించగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళ క్రితం వరకు గ్రీటింగ్ కార్డుల వ్యాపారం బాగా జరిగేదని, అయితే సెల్‌ఫోన్‌లు, ఇంటర్‌నెట్ వినియోగం బాగా పెరిగిపోయినందున వేలాది రూపాయలు పెట్టి తాము ఎన్ని మంచి మంచి గ్రీటింగ్ కార్డులు తెచ్చి అమ్మకానికి పెట్టినా ప్రజల్లో మాత్రం వాటిపట్ల ఆసక్తి కనబడటం లేదని అందుకే కార్డులు తెప్పించడం చాలా వరకు తగ్గించామని చెబుతున్నారు.

## ములకలేడు సాగునీటి సంఘం అభ్యర్థుల వివరాలు

**శెట్టూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



సాగునీటి సంఘం అభ్యర్థులు

ఈ నెల 14వ తేది సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కళ్యానదుర్గం శాసనసభ్యులు అమిలినేని నరేంద్రబాబు ఆధ్వర్యం లో గురువారం, టిడిపి అభ్యర్థులను ఖరారు చేశారు. వివరాల మేరకు.. అధ్యక్షులు తలారి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు గొల్ల వెంకటరమణప్ప, సాగునీటి సంఘం మెంబర్లు సి.గోవిందప్ప, జిఎల్ మణికంఠ, బోయదేవరాజు, ఆకుల నాగమణి సాగునీటి సంఘం అభ్యర్థులుగా ఎన్నుకొన్నందుకు ఆయకట్టు దారులకు, నాయకులు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్.తిప్పేస్వామి, అధికార ప్రతినిధి రామరాజు, ఎంపిటిసి జిఎల్.లింగప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థి ఓబుళపతి, డిడి మూర్తి, ఆర్.గోపాల్, ఉపసర్పంచు ఎరిస్వామి, టిజె మూర్తి, మెంబర్ వీరన్న, టిజె మూర్తి, దాసరి నరేష్, టిపి నరసింహమూర్తి, తలారి సన్న నరసింహులు, తలారి నీరు గంటి నరసింహులు, మంజునాథ్, డీలర్ రాజశేఖర్, డీలర్ ఎరిస్వామి, గోపాల్, డీలర్ సిద్ధా, నాగేంద్ర, జి.హరీష్, తలారి రాజగోపాల్, కట్టుబడి ఆరీఫ్, మల్లికార్జున, గంటయ్య, దొడ్డి ఈరన్న, దాసరి రాజా, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన అయ్యప్పస్వామి ఊరేగింపు

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



అయ్యాస్వామి మూల విరాట్

పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ అయ్యప్ప స్వామి భజన మందిరంలో గత రెండు రోజులుగా గురుస్వామి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అయ్యప్పస్వామి మాల ధారణ వేసిన భక్తాదులు నడుమ మొదటి రోజు మహాగణపతి హోమం అయ్యప్పస్వామి పూజ కన్నె స్వాముల లక్ష్యార్చన పూజ అనంతరం, రెండవ రోజు సాయంత్రం గంధం అలంకరణతో కూడిన అయ్యప్పస్వామిని ప్రత్యేక వాహనంలో రకరకాల పూలమాలతో అలంకరించిన అయ్యప్ప భక్తులు మస్వామి శరణం అయ్యప్ప శరణం అన్న సంకీర్తనలతో కూడలిలో నృత్యాలతో భజనలతో స్వామివారిని ఊరేగించడం పలువురి భక్తులను ఆకట్టుకుంది.



అయ్యప్పస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

## భక్తిశ్రద్ధలతో ఆంజినేయస్వామి మాలదారుల ఇరుముడి కార్యక్రమం

**ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

పట్టణంలోని 11వ వార్డు పార్కు ఆంజినేయస్వామి ఆలయంలో మాలదారుల ఇరుముడి కార్యక్రమం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర ద్వాదశి గురువారం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గుంతకల్లు మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజినేయస్వామి మాల ధరించిన మండల దీక్ష చేపట్టిన పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు ఉదయం ఆంజినేయస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గురుస్వాములచే ఇరుముడి కట్టుకొని వివిధ వాహనాల్లో కసాపురంకు బయలుదేరి వెళ్లారు. స్వామివారికి ఇరుముడి సమర్పించి వారు దీక్షను విరమిస్తారని గురుస్వాములు తెలిపారు.



ఆంజనేయస్వామి మాలదారులు ఇరుముడితో బయలుదేరిన దృశ్యం

## విద్యార్థులతో కలిసి భోంచేసిన జడ్పిటిసి

**అగళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలతోపాటు ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థు లతో కలిసి జడ్పిటిసి ఉమేష్ భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మంచి కూరగాయలు, ఆకుకూరలు, కందిబేడలతో కూడిన సాంబారుతో పప్పును ఇవ్వడంతోపాటు, కోడిగుడ్డును తప్పనిసరిగా అందించాలన్నారు. జడ్పిటిసితో ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను మధ్యాహ్న భోజనం గురించి, ఉపాధ్యాయులు పాఠాలు బోధించడం గురించి అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులతో కలిసిన భోజనం చేస్తున్న జడ్పిటిసి

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్




నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన రక్షణ పరికరాలను వెంటనే ఇవ్వలాని గతంలో చేసిన సమ్మె కాలపు ఒప్పందాల హామీలలోని పెండింగ్ జీఓలను వెంటనే జారీ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు, ఎన్ఎంఆర్‌క్లాప్ డ్రైవరన్లకు బకాయి జీతాలను ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్మికుల జీతాల పెంపు కోసం గతంలో చేసిన సమ్మె సందర్బంగా ప్రభుత్వం అంగీకరించిన రాతపూర్వకంగా ఇచ్చిన హామీలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల నుండి రూ.7లక్షలకు పెంపు, దహన సంస్కారాలకు రూ.20వేలు, పారిశుద్ధ్య కార్మికులకు, ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపులు తదితర జీఓలను జారీ చేసి వెంటనే అమలు చేయాలనని కళ్యాణదుర్గం మున్సిపాలిటిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు

**డి.హీరేహాళ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో జరిగిన పలు శుభకార్యాల్లో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి సుఖసంతోషాలతో ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైసీపీ కన్వీనర్ ఎం.బోయ వన్నూరుస్వామి, గ్రామసర్పంచ్లు శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, ఎంపిటిసి కల్యం సురేష్, విజయగౌడ, ఉమేష్‌గౌడ్, ధర్మేంద్రగౌడ్, గవిసిద్ధ, వెంకటేష్‌రెడ్డి, వడియార్ తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి గాదిలింగ, కుమారి, సత్యప్ప, మల్లేష్, గోవింద తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు

## విద్యుత్ పై పెంచిన భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి -సిపిఎం నాయకులు

**కొత్తచెరువు డిసెంబర్ 12 ప్రభాతవార్త.**

మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా గురువారం సిపిఎం నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ బిల్లులు వెంటనే ఉపసంహరించు కొని, ట్రూ అప్, సర్దుబాటు, విద్యుత్ డ్యూటీ, సర్వీస్ ఛార్జ్ వగైరా పేర్లతో పెంపుదల రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్ని రకాల అదనపు భారాలను రద్దు చేసి స్మార్ట్ మీటర్లు ఉపసంహరించు కోవాలి అదానీతో జరిగిన అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం. విద్యుత్ చార్జీలు పెంచినపుడు బాదుడే బాదుడు అని ఆందోళన చేసి తెలుగు దేశం కూటమి తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై రూ.6,072 కోట్ల రూపాయల భారం మోపడానికి ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బ్యల్లా అంజి, ముత్యాలు, నాగమణి, శ్రావణి, మహబూబ్, బాబావాలి తదితరులు పాల్గొన్నారు.

